తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 40 | శుక్రవారం జనవరి 24 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5


రిటైర్మెంట్ గురించి మాట్లాడిన రష్మిక.. ఆ హీరో దేవుడిలా కనిపించాడన్న నటి

8 లో..

ఇదండీ..కబురు..





# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

- హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్
- ముందుకొచ్చిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ
- రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ

## సిఎం రేవంత్, శ్రీధర్‌బాబుల సమక్షంలో ఒప్పందం

**కబురు,హైదరాబాద్ జనవరి 23:**

తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అమెరికాకు చెందిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ కుదర్చుకుంది. 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహుజాతో సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహుజా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని సచిత్ అన్నారు. అలాగే.. హైదరాబాద్‌లో 5000 కోట్ల పెట్టుబడులకు అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ ముందుకొచ్చింది. ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఉర్సా క్లస్టర్ స్థాపించనుంది. ఒప్పందంపై ఉర్సా క్లస్టర్ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ సంతకం చేశారు. అలాగే హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది.

మిగతాద్ది 2 లో

# తెలంగాణలో
# అమెజాన్ భారీ పెట్టుబడి

### రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం

### తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న దిగ్గజసంస్థ



**కబురు,హైదరాబాద్ జనవరి 23:**

పెట్టుబడుల వేటలో దావోస్‌లో సిఎం రేవంత్ బృందం బిజీగా ఉంది. వరుస భేటీలతో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు సాగుతున్నాయి. తాజాగా తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందు కొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్‌సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. ఈ పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్లను అమెజాన్ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మరోవైపు ఇన్ఫోసిస్ సీఎఫ్‌వో సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు. పోచారంలో ఐటీ క్యాంపస్ విస్తరణకు ఇన్ఫోసిస్ అంగీకారం తెలిపింది. రూ.750కోట్లతో మొదటి దశ విస్తరణ చేపడతామని ఆ సంస్థ తెలిపింది. దీంతో కొత్తగా 17వేల ఉద్యోగాలు రానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దావోస్ వేదికగా తెలంగాణలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఎంవోయూ చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో 300 మెగావాట్ల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్ ప్రెసిడెంట్ అహుజాతో జరిగిన భేటీలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ ఎంవోయూ చేసుకున్నారు. హైదరాబాద్‌లో రూ.4,500 కోట్ల పెట్టుబడులకు బ్లాక్‌స్టోన్ ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.అమెరికా సంస్థ ఉర్స్ క్లస్టర్స్ తెలంగాణలో రూ.5 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం చేసుకుంది. మంత్రి శ్రీధర్ బాబుతో ఉర్స్ క్లస్టర్స్ సీవోవో సతీశ్, సీఆర్వో ఎరిక్ వార్నర్ భేటీ అయ్యారు. ఈ సంస్థ హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.

2లో..



## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..
## రెండు ప్రాజెక్టులకు పేర్లు మార్పు

**కబురు,హైదరాబాద్ జనవరి 23:**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్, సింగూరు ప్రాజెక్టుల పేర్లను మార్చింది. ఈ మేరకు రాష్ట్ర నీటి పారుదల శాఖ 2025, జనవరి 23న ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డికి గుర్తుగా.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టింది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎస్. జైపాల్ రెడ్డి పీఆర్ఎల్ఐ ప్రాజెక్టుగా నామకరణం చేసింది.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో పాటు సింగూరు ప్రాజెక్ట్ పేరును కూడా రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. సింగూరు ప్రాజెక్టుకు మంత్రి దామోదర రాజనర్సింహ తండ్రి, దివంగత కాంగ్రెస్ నాయకుడు రాజనర్సింహ పేరు పెట్టింది. సింగూరు ప్రాజెక్టుకు సిలారపు రాజనర్సింహ ప్రాజెక్టుగా నామకరణం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలా.?



- ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన
- ట్విటర్ వేదికగా సీఎంపై కేటీఆర్ సెటైర్లు

**కబురు,హైదరాబాద్ జనవరి 23:**

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు చేసుకుంటున్నారు.

మిగతాది 2లో

## మంత్రి సీతక్క వ్యాఖ్యలతో
# పల్లెల్లో ఎన్నికల ఫీవర్

**కబురు,హైదరాబాద్ జనవరి 23:**

- ఏ నలుగురు ఉన్న చోట్ల ఎన్నికలపై చర్చ
- స్థానిక సంస్థల ఎన్నికలపై ఊహాగానాలు
- త్వరలో రాష్ట్రంలోని 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లోని సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు




మిగతాది 2లో



## క్యాంపస్‌ను విస్తరించనున్న దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్

- అదనంగా 17వేల ఉద్యోగులు
- ఫస్ట్ ఫేజ్‌లో రూ. 750 కోట్లతో ఐటీ భవనాలు

**కబురు,హైదరాబాద్ జనవరి 23:**

ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను విస్తరించనుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రణాళిక సిద్ధం చేసింది.

02

## కొత్తరేషన్‌కార్డులతో
## 40 లక్షల మందికి లబ్ధి
### - ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**కబురు,హైదరాబాద్ జనవరి 23:**

ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇప్పటికే అప్లై చేసుకున్న వారికి సంబంధించి రేషన్ కార్డు అర్హత కలిగిన వారి జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

## ఆశయాన్ని దెబ్బతీసే ఆచరణ?




రాజకీయాలకు అతీతంగా సాగాల్సిన విద్యారంగానికీ రంగులు అంటుకున్నాయి. కేంద్రం ఇటీవల జారీ చేసిన 'యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనలు - 2025' ముసాయిదా చర్చనీయాంశమైంది. విశ్వవిద్యాలయ ఉపకులపతుల ఎంపిక ప్రక్రియను సమూలంగా మార్చేస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి వెలువరించిన ఈ ముసాయిదా బీజేపీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలలో రచ్చ రేపుతోంది. ఉమ్మడి జాబితాలోని అంశమైన విద్యారంగంలో సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం పెత్తనం చేయాలనుకుంటున్నదన్నది ప్రతిపక్షాల ఆరోపణ.తాజా యూజీసీ ముసాయిదా అందుకు నిదర్శనమన్నది వాటి భావన. రాష్ట్ర గవర్నర్ నిర్వాకమా అని ఇప్పటికే పలు యూనివర్సిటీల్లో వీసీలు లేకుండా పోయిన తమిళనాడు ఈ ముసాయిదాను తక్షణమే ఉపసంహరించాలని కేంద్రాన్ని కోరుతూ చట్టసభలో తీర్మానం చేయడం గమనించాల్సిన అంశం. వీసీల పదవీ కాలాన్ని మూడు నుంచి అయిదేళ్ళకు పెంచడం మంచిదే అయినా, పరిశ్రమ నిపుణులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల పేరిట కాషాయ భక్తుల్ని వీసీలను చేస్తారన్న అనుమానాలకు జవాబు దొరకడమే కష్టంగా ఉంది.ముసాయిదా ప్రకారం వైస్‌ఛాన్సలర్ల (వీసీల) నియామకం కోసం ముగ్గురు సభ్యుల అన్వేషణ, ఎంపిక కమిటీని నియమించే అధికారాన్ని ఛాన్సలర్లకు, అంటే కేంద్రసర్కార్ నియమించే ఆ యా రాష్ట్రాల గవర్నర్లకు కట్టబెట్టారు. ఒకవేళ మార్గదర్శకాలను గనక అమలు చేయకుంటే... సదరు విద్యా సంస్థను యూజీసీ పథకాల నుంచి, లేదంటే అసలు డిగ్రీ కోర్సులు చెప్పడానికైనా వీలు లేకుండా బహిష్కరించవచ్చు. ఈ ముసాయిదాపై సంబంధిత వర్గాలు, సామాన్య ప్రజలు నెల రోజుల్లోగా తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు చెప్పాలని కేంద్రం కోరుతోంది. వైస్-ఛాన్సలర్ మాట అటుంచి, పాఠశాల నుంచి కాలేజ్‌లు, విశ్వవిద్యాలయాల దాకా విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తుంటే, రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదానైనా కేంద్ర ప్రభుత్వం నియమించిన వ్యక్తి (గవర్నర్)కి అసలెలా కట్టబెడతారన్నది తమిళనాడు సీఎం స్టాలిన్ సహా పలువురి ప్రాథ మిక ప్రశ్న. సమాఖ్య స్ఫూర్తినే దెబ్బ తీసేలా ఉన్న తాజా ముసాయిదాను వ్యతిరేకిస్తూ, ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలు చట్టసభల్లో తీర్మానాలు చేయాలని ఆయన ఏకంగా పిలుపునివ్వడం విశేషం. ఇప్పటికే తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ సహా అనేక రాష్ట్రాల్లో ప్రజలెన్నుకున్న ప్రభుత్వా లకూ, పై నుంచి వచ్చిన గవర్నర్లకూ మధ్య నిత్య ఘర్షణ చూస్తూనే ఉన్నాం. రాష్ట్ర సర్కార్లు నడిపే పలు విశ్వవిద్యాలయాల్లో సదరు గవర్నర్లే ఛాన్సలర్లు. వీసీల నియామకంపై వాళ్ళు రాష్ట్ర ప్రభు త్వాల అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉదంతాలు కోకొల్లలు. ఇప్పటి వరకు వీసీల నియా మక అన్వేషణ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వాలే ఏర్పాటుచేసేవి. తాజా ముసాయిదా ప్రకారం ఆ కమిటీల నియామకం సైతం ఛాన్సలర్లయిన గవర్నర్ల చేతిలోకి వెళ్ళిపోనుంది. ఢిల్లీ నుంచి తాము పంపే రబ్బరు స్టాంపులతో రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్ని సైతం తమ చేతుల్లోకి తీసుకోవాలన్న ప్రయత్నమిది అని ప్రతిపక్షాల ఆరోపణ. కేంద్ర పాలకులు ఆ ఆరోపణల్ని నిజం చేయరాదు. నిజానికి, నూతన జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ) అమలు చేస్తామంటూ కేంద్రం ప్రకటించి మూడున్నరేళ్ళు దాటినా, ఉన్నత విద్యాసంస్థల సంస్కరణ నేటికీ నత్తనడక నడుస్తోంది. దీర్ఘకాల లోపాల్ని సవరించి, ఆధునిక కాలానికీ, విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ అవసరాలకూ తగ్గట్లు యూనివర్సిటీలను తీర్చిదిద్దాల్సి ఉంది. ఉన్నత విద్యకు సంబంధించి నియంత్రణ వ్యవస్థయిన యూజీసీది అందులో ప్రధాన బాధ్యత. అతిగా నియంత్రిస్తోందంటూ గతంలో విమర్శలను ఎదుర్కొన్న యూజీసీ వైఖరి తాజా ముసాయిదాలో కొంత మారినట్టు కనిపిస్తోంది కానీ, కొత్త విమర్శలకు తావిచ్చింది. ఫలానా అంశం బోధించాలంటే అందులో పీజీ చేసి ఉండాల్సిందేనన్న అర్హత ప్రమాణాల్ని సడలించడం, వీసీ పదవికి పరిశ్రమలోని సీనియర్లు, ఉన్నతాధికారులకు సైతం వీలు కల్పించడం లాంటివి కొందరు స్వాగతిస్తే, మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా,సంస్థాగత స్వతంత్రత ఎన్‌ఈపీ ప్రధానోద్దేశమైతే... తద్విరుద్ధంగా వీసీల నియామకంలో గవర్నర్లకు పెద్దన్న పాత్ర కల్పించడంతో కథ మళ్ళీ మొదటికొచ్చింది. 'నీ ఎడమ చేయి తీయి... నా పుర్ర చేయి పెడతా' అన్నట్టు ఇక వీసీల ఎంపికలో రాష్ట్రం బదులు కేంద్రం పట్టు బిగుస్తుందన్న మాట. పార్లమెంట్ చేసిన 1956 నాటి చట్టం ప్రకారం తన పరిధిలోకే రాని వీసీల ఎంపిక, నియామకాన్ని యూజీసీ నియంత్రించాలనుకోవడం సమస్యే కాదు రాజ్యాంగపరమైన చిక్కులు తెస్తుంది. గతంలో శాస్త్రవేత్త నాయుడమ్మ లాంటి వారిని వీసీలుగా నియమించినప్పుడు, వారి విజ్ఞానం విద్యాలయాలకు వన్నె తెచ్చింది. అలా చూస్తే, అధ్యాపక వర్గానికి ఆవల ఉన్న వృత్తి నిపుణులకు సైతం తలుపులు తెరవడం వల్ల ఉన్నత విద్యా సంస్థల్లో ప్రతిభావంతుల సమూహం పెరగడం మంచిదే. యూనివర్సిటీల్లో నియామక నిబంధనల్ని సరళం చేయడం స్వాగతించాల్సిందే. కానీ, ఇప్పుడైనా, అప్పుడైనా వీసీ పదవిని రాజకీయ నియామకంగా మార్చడంతోనే అసలు సమస్యంతా! వీసీల నియామకాల్లో రాజ్‌భవన్‌ను కీలకంగా మార్చడమన్నది అసలు ఎన్‌ఈపీ లక్ష్యాలకే విరుద్ధం.ఇప్పటికే పలు రాష్ట్రాల్లో యూనివర్సిటీలు అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలకూ, గవర్నర్లకూ మధ్య నలిగి పోతున్నాయి. వీసీల ఎంపిక సైతం గవర్నర్ల చేతికొచ్చాక పరిస్థితేమిటో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఉన్నత విద్యాలయ ప్రాంగణాన్ని నడిపే ఉత్తముడి ఎంపిక ఇటు రాష్ట్రం, అటు కేంద్రాల రాజకీయ ఒత్తిళ్ళకు అతీతంగా ఉన్నప్పుడే ఫలితం ఉంటుంది.

## మంత్రి సీతక్క వ్యాఖ్యలతో

# పల్లెల్లో ఎన్నికల ఫీవర్

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలోని పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చోట గూమి కూడినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. ఈసారి ఎవరు పోటీ చేస్తారు..? పోటీ చేసే ఫలానా మల్లయ్య లేదా ఎల్లయ్య గెలుస్తాడా..? ఓట్లు పడతాయా..? అని సీరియస్ డిస్కషన్ పెట్టుంటున్నారు. ఇక నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సైతం ఎదురు చూస్తున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న వారు గ్రామాల్లోనే మకాం వేసి ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంచి, చెడులతో ఏమాత్రం సంబంధం లేకుండా గ్రామాల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే.. గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక అప్డేట్ ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయగా.. ఇప్పటికే నివేదిక సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని వచ్చాక ఆమోదం పొందుతుందని తెలిపారు. బుధవారం సెక్రటేరియట్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మంత్రి.. సీఎం రేవంత్ వచ్చాక పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందని అన్నారు. కాగా, మంత్రి ప్రకటనతో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికలు ఉండే ఛాన్స్ ఉందని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా పోటీ చేసే వారు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. 1,14,620 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. క్రితంసారి 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో మ్మొత్తం 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా మరో 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది. గతేడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు.

# క్యాంపస్‌ను విస్తరించనున్న దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్

మొదటిపేజీ తరువాయి
ఇందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేష్ సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. అనంతరం ప్రకటన విడుదల చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్‌లో ఇన్ఫోసిస్ సంస్థ రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడుతుంది. వచ్చే రెండు, మూడేళ్లలో ఈ నిర్మాణం పూర్తవుతుంది. ఈ కొత్త సెంటర్ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ పర్యావరణ వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుంది. దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచుతుంది. ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో దాదాపు 35,000 మంది ఉద్యోగులున్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని, ఇప్పుడున్న ఐటీ సమూహాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని జయేష్ సంగ్రాజ్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసే లక్ష్యంతో అన్ని రంగాల్లో ప్రముఖ సంస్థలు, పారిశ్రామిక దిగ్గజాలకు ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. అటు, తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందుకొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రూ.60 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వంతో జరగ్గా.. రాష్ట్రంలో డేటా సెంటర్లను సంస్థ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. దావోస్‌లో పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటికే రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించింది. గతేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి మూడింతలకు మించిన పెట్టుబడులు రావటం విశేషం. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 10 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్‌లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో దాదాపు 46 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

## కొత్తరేషన్‌కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి

మొదటిపేజీ తరువాయి
అయితే దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేరు లేని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే గ్రామ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం.. రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రభుత్వం సూచిస్తోంది. దీంతో గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. అయితే రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామ సభల్లో తీవ్ర గందరగోళం, ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. 10 ఏళ్ల పాటు రేషన్ కార్డుల జారీపై దృష్టి పెట్టలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తోందని చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్, మానకొండూరులో నిర్వహించిన గ్రామసభలకు హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ దుకాణాల్లో ఇక నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తేల్చి చెప్పారు. అయితే రేషన్ కార్డు రాని వారు అధైర్యపడొద్దని.. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు రాలేదని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పేదలందరికీ రేషన్ కార్డులు ఇస్తామని.. ప్రతిపక్షాలు ఆరోపణలను ఎవరూ పట్టించుకోవద్దని చెప్పారు.ప్రజాపాలన సందర్భంగా వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన గ్రామసభలు.. ఈనెల 24వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అయితే ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా.. అందులో పేరు లేకపోతే ఈ గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవాలని ప్రభుత్వం చెప్పడంతో.. ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు.

## హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలా.?

మొదటిపేజీ తరువాయి
ఇప్పటికే మేఘా, స్కైరూట్ ఏరోస్పేస్, కంట్రోల్‌ఎస్ వంటి పలు కంపెనీలతో వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. అయితే ఈ పెట్టుబడుల ఒప్పందాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. హైదరాబాద్ ఆధారిత కంపెనీలను దావోస్ తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకోవటమేంటని అన్నారు. రేవంత్ సర్కార్ ఇన్నోవేటివ్ ఆలోచన, పాలన అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. 'వినూత్న ఆలోచన అంటే ఏమిటి ? హైదరాబాద్ ఆధారిత కంపెనీలను స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కి వేల మైళ్ల దూరం ప్రయాణించి పెట్టుబడులు ప్రకటించేలా చేయడం! నిజంగా సర్కస్‌లా ఉంది. హైదరాబాద్‌లో చాయ్ తాగుతూ పూర్తి చేయాల్సిన ఒప్పందాలను.. స్విట్జర్లాండ్‌లో హాట్ చాక్లెట్‌తో పూర్తి చేయాల్సి వచ్చింది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

మొదటిపేజీ తరువాయి
బ్లాక్ స్టోన్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదర్చుకుంది. హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను బ్లాక్ స్టోన్ ఏర్పాటు చేయనుంది. ఏఐ ఆధారిత సేవలను డాటా సెంటర్ అందించనుంది. కాగా.. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగింది. అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయి. దాదాపు 10 ప్రముఖ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా.. 46 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక నేటితో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగియనుండటంతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

## తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టబడి

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మైత్రా ఎనర్జీ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో మైత్రా గ్రూప్ డైరెక్టర్ గిరీశ్ గెల్లి భేటీ అయ్యారు. రూ.7వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి మైత్రా గ్రూప్ ఎంవోయూ చేసుకుంది. హైదరాబాద్‌లో 6.9 గిగావాట్ల సోలార్స్ సెల్స్, మాడ్యూల్స్ యూనిట్ ఏర్పాటుకు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. మరో 6.9 గి.వా. సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. మైత్రా ఎనర్జీ ప్రాజెక్టులతో సుమారు 2,500 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

# వివరాలను వెంటదివెంట ఆన్ లైన్ లో నమోదు చేయాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...
- బాలుర గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ...











కబురు న్యూస్,నిజామాబాద్, జనవరి 23 : ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన తో పాటు,గ్రామ సభల ద్వారా సేకరించిన వివరాలను వెంటదివెంట ఆన్ లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు.బోధన్ మండలం బండార్ పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ లో కలెక్టర్ పాల్గొన్నారు.గ్రామసభ నిర్వహిస్తున్న తీరును,సదుపాయాల కల్పనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులను గుర్తిస్తూ,రూపొందించిన ముసాయిదా జాబితాను పరిశీలించి, గ్రామ సభలో చదివి వినిపించారా? అని అడిగి తెలుసుకున్నారు. వివిధ పథకాల కోసం గ్రామ సభలో కొత్తగా వచ్చిన దరఖాస్తుల గురించి ఆరా తీశారు.వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,ఎప్పటికప్పుడు సమగ్ర వివరాలను ఆన్ లైన్లో అప్లోడ్ చేయించాలని ఆదేశించారు.వివిధ మార్గాల ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చొరవ చూపాలని అన్నారు.అనంతరం బోధన్ పట్టణ శివారులో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టోర్ రూమ్, కిచెన్,డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు.స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు.మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు.ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు.కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు.ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు,నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని,కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.నాసిరకమైన బియ్యం,వంట నూనె,ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,స్థానిక అధికారులు ఉన్నారు.

## వర్ద్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌమారదశ పై అవగాహన...





కబురు న్యూస్,బోధన్ జనవరి 23..
వుమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధర్వంలో బోధన్ మండలంలోని పెంటఖుర్ధు, సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 8.9,10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు గురువారం వర్ద్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటి కో ఆర్డినేటర్లు చంద్రశేఖర్, రజిత లు కౌమార దశ గురించి అవగాహన కల్పించారు. కౌమారదశలో వచ్చే మార్పుల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత లైంగిక ఆరోగ్యం, రుతుచక్రం, లైంగక వ్యాధులు,రక్తహీనత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల బాలికల రక్షణ, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలుగా నిలిచిన బాల బాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పెంటాఖుర్ధు జల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నాకర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, థామసయ్య, సాయిరాం, సరిత, ఉమామహేశ్వరి, శోభారాణి, రాంచందర్, వీరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి వసతి గృహము ఎన్నికలు




కబురు న్యూస్,నిజామాబాద్ ప్రెస్ క్లబ్, జనవరి 23 :
ఏప్రిల్ 13 తేదీన పద్మశాలి వసతి గృహము ఎన్నికలు నిర్వహించనున్నట్లు వసతిగృహం అధ్యక్షుడు రచ్చ మురళి తెలియజేశారు.గురువారం నిజామాబాదులోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,ఇప్పటివరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసిన వారి వివరాలు ఈ నెలాఖరు వరకు అందజేయాలని తెలిపారు.ఈ సమావేశంలో నర్సింలు,సత్యపాల్,హనుమండ్లు, భాస్కర్,గంగరాజు,మురళి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి... ప్రిన్సిపల్





కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 23

బాన్సువాడ ఎస్ఆర్ యన్ కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ కార్యాలయంలో నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ప్రిన్సిపల్ వేణుగోపాలస్వామి అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు ఎంప్లాయిమెంట్ మంచి వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ వినయ్ కుమార్, పోతురాజు శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం... మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్

- దరఖాస్తులు సర్వేలతోనే సరిపెడుతున్న ప్రభుత్వం.... వైస్ చైర్మన్



కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 23
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించక ప్రజలను దరఖాస్తులను స్వీకరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. గురువారం బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డులో జరిగిన వార్డు సభలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ జరిగిందో చూపించాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం దరఖాస్తులు తీసుకొని ప్రజలకు రేషన్ కార్డులు అందించలేదని వ్యాఖ్యలు చేశారని, ఆ దరఖాస్తులకు అనుగుణంగా ప్రజలకు రేషన్ కార్డు, ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తుల ద్వారానే రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు ఎందుకు అందించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బాన్సువాడ పట్టణంలో ఆత్మీయ భరోసా పథకం ఏలా అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూడాలని, పథకాల అమలు ఆలస్యం అయితే బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆర్హులైన వారికి అందించడమే ప్రభుత్వ ధ్యేయం.. పోచారం శ్రీనివాస్







కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 23

రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తుందని, నిజమైన పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడం కోసమే గ్రామ సభలు, పట్టణాల్లో వార్డు సభలు ఏర్పాటు చేసి అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ సలహాలు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని 13, 15, వార్డులలో నిర్వహించిన గ్రామసభలో వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, కుల మత పార్టీలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలు అర్హులైన వారికి అందుతాయన్నారు. రేషన్ కార్డుల దరఖాస్తు నిరంతర ప్రక్రియని రేషన్ కార్డులపై ప్రతిపక్షాలు చేసే వాక్యాలను ప్రజలు నమ్మవద్దన్నారు. వార్డు సభలలో ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై ప్రజలు దరఖాస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి తహసిల్దార్ వరప్రసాద్, మున్సిపల్ చైర్మెన్ జంగం గంగాధర్ , మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మొసిన్ ,కృష్ణ రెడ్డి ,అంజి రెడ్డి , కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్,ఎజాస్,గుడాల నగేష్,గొల్ల వెంకన్న యాదవ్, షాహబ్ ,మాజీ వార్డు సభ్యులు దాసరి శ్రీనివాస్,రాయిస్,జహీర్, రవీందర్ ,షోయెబ్,గౌస్, బాబా, హకీమ్, మున్సిపల్ అధికారులు మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ విద్యార్థి సేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...





కబురు న్యూస్,బోధన్ జనవరి 23..
బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ విద్యార్థి సేన, ఛత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. గురువారం స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్, హిందూ హృదయ సామ్రాట్ బాలా సాహెబ్ ఠాక్రే ల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ సేన వ్యవస్థాపకులు పసుపులేటి గోపికిషన్ మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి అనే ఒకే ఒక్క ఉద్దేశంతో గత 22 సంవత్సరాలుగా రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూ హృదయ సామ్రాట్ బాల సాహెబ్ ఠాక్రే, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ల ఆశయ సాధన కోసం యువత దేశభక్తి, ధర్మభక్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం భారతీయ విద్యార్థి సేన పట్టణ అధ్యక్షులు కస్ప లింగం మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు. యువత సేవా కార్యక్రమంలో ఒక పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ సేన సభ్యులు గౌతమ్ గౌడ్, కిరణ్, లోకేష్, విజయ్, బి.వి.ఎస్ సభ్యులు ఆకాష్, ఉదయ్, గణేష్, కళ్యాణ్, బన్నీ, శ్రీధర్, బన్నీ, శ్రావణ్, కుమార్, అనిల్, సాయికుమార్, గంగాధర్, రవి, మనోహర్, హనుమంతు, శేఖర్, వికాస్,సోను, బివిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి...



కబురు న్యూస్,బోధన్ జనవరి 23..
సాయి ఆదర్శ యువతి మండలి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ఆదర్శ యువతి మండలి అధ్యక్షురాలు పద్మాసింగ్ మాట్లాడుతూ 1887 జనవరి 23న జన్మించిన స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టడానికి సైనిక చర్య ద్వారానే సాధ్యమని నమ్మి ఇండియన్ నేషనల్ ఆర్మీ ని స్థాపించారని గుర్తు చేశారు. యువతను స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనేటట్లు చేసి, యువతకి మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తానని అన్న నేతాజీ నేటికీ మనందరికీ ఆదర్శమూర్తి అని కొనియాడారు. నేతాజీ నూరి పోసిన దేశభక్తిని అందిపుచ్చుకుని సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని చెప్పారు. ఈయన జన్మదినాన్ని పరాక్రమ దివాసుగా జరుపుకుంటారన్నారు. ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు...
# ఎంఈఓ నాగేశ్వరరావు





**కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 23**

బాన్సువాడ మండలంలోని బోర్లం, తిరుమలాపూర్ దేశాయిపేట్, కోయ్యగుట్ట తండా,సోమేశ్వర్, బోర్లం క్యాంప్ గ్రామపంచాయతీలలో గురువారం ప్రజా పాలన గ్రామసభలు అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల జాబితా లబ్ధిదారుల పేర్లను గ్రామసభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ రేషన్ కార్డుల దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని, రేషన్ కార్డులు రాలేవని ఆందోళన చెందవద్దన్నారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నట్లయితే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రజలు గత 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నామని, ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు, వ్యవసాయ భూములు ఉన్నవారికి రేషన్ కార్డులు వస్తున్నాయని గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అధికారులు సర్వే చేపట్టి అర్హులైన వారికే రేషన్ కార్డులను అందజేయడం జరుగుతుందని ప్రజలకు సమాధానం ఇచ్చారు. పదేళ్ల నుండి నిజమైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం లేదని సంబంధిత అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు, ఎంపీడీవో బషిరుద్దిన్, పంచాయతీ కార్యదర్శులు రహెల బేగం, గీత, పండరి, నవీన్ కుమార్, సృజన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం.. ఎంపీవో



**కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 23**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు రేషన్ కార్డులు అందుతాయని ఎంపీవో సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురు వారం బాన్సువాడ మండలంలోని కోయ్యగుట్టతండా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన గ్రామసభలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పంచాయతీ కార్యదర్శి రహేలా బేగం గ్రామసభలో చదివి వినిపించారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా కు ప్రజలు దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణరెడ్డి, ప్రత్యేక అధికారి ముజాహిద్, పంచాయతీ కార్యదర్శులు రహేళ బేగం, గణేష్, నాయకులు తార్యా

## తపస్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు..

**కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 23**



బాన్సువాడ పట్టణంలో స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్ నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయంతి తప్ప వర్ధంతి లేని మహానీయుడు సుభాష్ చంద్రబోస్ అని, యువత ఆయన ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కిష్టయ్య, శంకర్, వేద ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**కబురు న్యూస్, బాన్సువాడ, జనవరి 23**



బాన్సువాడ పట్టణంలో బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాయుధ పోరాటంతో ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన వీరుడు స్వాతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్క యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు తుప్తి ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు చిదూర సాయిలు, కొనాల గంగారెడ్డి, శ్రీకాంత్,అశ్విన్, గంగారాం, విశాల్,సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికి సంక్షేమ పథకాలు...



**కబురు న్యూస్,బోధన్ జనవరి 23..**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బోధన్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన వార్డు సభలను బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివారు ప్రజాపాలన వార్డు సభలలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత్రుత్వంలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఈ సందర్బంగా ఆమె తెలిపారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 23 :**

నిజామాబాద్ సుభాష్ నగర్ ఎన్జీవోస్ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబికా సత్యనారాయణ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భారత స్వతంత్ర ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం కీలకమైనదని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ముఖ్యంగా యువత కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్లంకి పురుషోత్తం రావ్,వినోద్,నర్సింలు,నాగేశ్వర్ రావు,లవంగ రాజు,బిందు,రషిదా బేగం తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100 దుర్వినియోగం చేసిన వ్యక్తికి జైలు శిక్ష...

**కబురు న్యూస్,బోధన్ జనవరి 23..**



డయల్ 100 దుర్వినియోగం చేసిన వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష ఖరారు అయినట్లు పట్టణ ఎస్.హెచ్.ఓ.వెంకటనారాయణ తెలిపారు. బోధన్ పట్టణంలోని గోశాల కు చెందిన షేక్ షారుక్ అనే వ్యక్తి మద్యం సేవించి పలుమార్లు డయల్ 100 కు కాల్ చేసి పోలీసుల సమయాన్ని వృధా చేసినందుకు గాను వ్యక్తిపై కేసు నమోదు చేసి గురువారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిందని సీఐ తెలిపారు. దీంతో వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారని సిఐ తెలిపారు. బోధన్ పట్టణంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులకు కూడా సెకండ్ క్లాస్ ముందు హాజరుపరచగా కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు.

## సదానంద్ రెడ్డి మృతికి సంతాపం తెలిపిన బార్ అసోసియేషన్




**కబురు న్యూస్ నిజామాబాద్,లీగల్,జనవరి 23 :**




నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ పొద్దుటూరు సదానంద్ రెడ్డి గురువారం మృతి చెందారు.ఆర్మూర్ మండలం ఇస్సపల్లి గ్రామానికి చెందిన ఆయన ఉస్మానియా యూనివర్సిటీ నుండి లా పట్టాభద్రులై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకుని నిజామాబాద్ జిల్లాకోర్టు లో న్యాయవాదిగా యాభై ఏళ్లకు పైగా ప్రాక్టీస్ చేశారు. ఆయన మృతికి సంతాప సూచకంగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం న్యాయవాదిగా పనిచేసి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ముంపు గ్రామాల రైతులకోసం న్యాయస్థానాలలో పలు సివిల్ దవాలు వేసి విజయం సాధించించారని తెలిపారు.రెడ్డి మృతికి రెండు నిమిషాలు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించినట్లు తెలిపారు.బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ర్ కిరణ్ కుమార్ గౌడ్,తుల గంగాధర్ మాట్లాడారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు,కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బలాల




**కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 23**

బాన్సువాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఐఎం పార్టీ కార్యాలయాన్ని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల ప్రారంభించారు.. ఈ సందర్భంగా బాన్సువాడ ఎంఐఎం నాయకులు ఎమ్మెల్యేను పలువురు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, అధ్యక్షులు సయ్యద్ ఖాన్, కార్యదర్శి అతీఫ్ అజీమ్, అబ్దుల్ రహీం,హాశం, పార్టీ యూత్ అధ్యక్షులు అబ్దుల్ లయక్, సోషల్ మీడియా ఇన్చార్జ్ హేకీఫ్ హుస్సేన్, హైమద్, ఇద్రిస్, కృష్ణ, మైను ఖలీల్, మైనజ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్య ద్వారానే సమాజం మారుతుంది... ఎమ్మెల్యే అహ్మద్ బలాల




**కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 23**

విద్య ద్వారానే సమాజాన్ని మార్చవచ్చని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో సలారే మిల్లత్ పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుండే మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యాన్ని నెరవేర్చె దిశగా మంచిగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్, అజీమ్, పార్టీ యూత్ అధ్యక్షులు అబ్దుల్ లయక్, రహీం,హషం,అఖిల్, హైమద్, అఖిఫ్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్య సమరయోధులు సుభాష్ చంద్రబోస్




**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,జనవరి 23 :**

బ్రిటిష్ వలస పాలకుల నుండి భారత దేశ విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితమే నేటి యువతరానికి దిక్సూచి అని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు.జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో బోస్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.బ్రిటిష్ పరాయి పాలన వద్దని,భారతదేశాన్ని,భారత ప్రజలే పాలించుకుంటారని ఎలుగెత్తి చాటిన మహనీయుడని అన్నారు.బోస్ త్యాగానికి గుర్తుగా ప్రతి గ్రామ కూడలిలో విగ్రహం ఉండటమే నిదర్శమని జగన్ పేర్కొన్నారు.భారతమాత ముద్దుబిడ్డగా ఎన్నో త్యాగాలు చేసి చిరస్మరణీయుడిగా నిలిచారని అన్నారు.నేటితరం బోస్ ను ఆదర్శంగా తీసుకుని ఎదగాలని జగన్ కోరారు.ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు,కార్యదర్శి దొన్పల్ సురేష్,కోశాధికారి దీపక్, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్,న్యాయవాదులు తులసీదాస్ మానిక్ రాజు,ఆశ నారాయణ ఉదయ్ గోవర్ధన్ మెట్టు నరేష్ నాగ సురేష్ రణదీశ్.అరటి నారాయణ అయూబ్ అహ్మద్,ఉదయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ల అప్పగింత...



**కబురు న్యూస్,బోధన్ జనవరి 23..**

బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 14మొబైల్ ఫోన్లను రికవరీ చేసి భాదితులకు అప్పగించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. తమ ఫోన్లు పోయాయని 14 మంది బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం భాదితులకు అప్పగించటం జరిగిందని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ బాలికల కళాశాలను సందర్శించిన అర్బన్ ఎమ్మెల్యే

**కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 23 :**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాల మైదానంలో ప్రిన్సిపాల్ తన స్వంత డబ్బులతో 40 వేల రూపాయల వెచ్చించి మొరం వేయించి చదును చేయించి మొక్కలు పెంచడం పట్ల ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ ను అభినందించారు.అంతకు ముందు కళాశాలలో ఉన్న మైదానం బురద గుంటలా ఉండేదని,కనీసం ప్రార్ధన చేయడానికి విద్యార్థినులు నిలబడే పరిస్థితి లేదని ప్రిన్సిపాల్ తెలిపారు.కళాశాలలో మొక్కల పెంపకం ఎమ్మెల్యేను ఆకట్టుకుంది.కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల విషయమై ప్రీన్సిపాల్ బుద్ధిరాజ్ ఎమ్మెల్యేకు విన్నవించారు.కళాశాల స్టేజ్ పైన షెడ్ నిర్మిస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని ప్రిన్సిపాల్ కోరారు.విద్యార్థులకు ఎండ,వానతో స్టడి అవర్ నిర్వహించడం ఇబ్బందిగా ఉందని తెల్పడంతో వెంటనే,షెడ్ నిర్మాణానికి అంచనాలు రూపొందించి పంపించాలని,షెడ్ నిర్మాణానికి తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బోధన్ ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం...

**కబురు న్యూస్,బోధన్ జనవరి 23..**





రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం బోధన్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా బోధన్ ఏసీపీ శ్రీనివాస్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, పండరి లు విచ్చేసి రోడ్డు భద్రత నియమాల గురించి ఆర్టీసీ ఉద్యోగులకు వివరించారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ నియమాలను పాటించాలని ఈ సందర్భంగా వారు కోరారు. అదేవిధంగా పూర్తి ఏకాగ్రతతో బస్సును నడపాలని సూచించారు. అనంతరం డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్ సోదరులు మద్యం సేవించరాదని, మంచి ఆహార అలవాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డిసెంబర్2024 మాసానికి గాను అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ప్రగతి చక్రం అవార్డులతో సన్మానించారు.

# పార్టీని బలోపేతం చేయాలి...

## మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల..

**కబురు న్యూస్, బోధన్ జనవరి 23..**





పార్టీని బలోపేతం చేస్తూ ప్రజాసేవలో ముందుండాలని మలక్ పేట్ ఎమ్మెల్యే, ఎంఐఎం పార్టీ నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. బోధన్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎంఐఎం పార్టీలో మీర్ ఇలియాజ్ అలీ ఆధ్వర్యంలో సుమారు 500 మంది బోధన్ వాసులు గురువారం చేరారు. పార్టీలో చేరిన మీర్ ఇలియాస్ అలీతో పాటు యువకులను ఎంఐఎం పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం మీర్ ఇలియాస్ అలీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో ఎంఐఎం పార్టీ నిత్యం ప్రజలలో ఉంటూ సేవ చేస్తుందని గుర్తు చేశారు. కులమతాలకతీతంగా బోధన్ ప్రాంతంలో అనేక కార్యక్రమాలు ఎంఐఎం పార్టీ ద్వారా చేయడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా సేవలో ముందుండాలని సూచించారు. రాబోయే ఎన్నికలలో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, ప్రజలకు చేరువయ్యే దిశలో ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ...పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు కార్యాచరణతో విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తు కార్యాచరణ లేకపోతే తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలు అడియాసలు అవుతాయని అన్నారు. చాలామంది నిరుపేద కుటుంబానికి చెందిన వారే సమాజంలో ఉన్నారని గుర్తు చేశారు. తల్లిదండ్రులు నిరుపేద పరిస్థితులలో కూడా తమ పిల్లలు మంచి విద్యను గావించాలన్న ఉద్దేశంతో వ్యయ ప్రయాసాలకోర్చి చదివిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిరుపేద విద్యార్థులకు 10వ తరగతి విద్యను సునాయాసంగా చదివి అత్యుత్తమ మార్కులు సాధించాలన్న ఉద్దేశంతో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్ ఖాన్, నిజామాబాద్ నగర అధ్యక్షుడు ఫాజిల్ షకీల్, భైంసా మున్సిపల్ చైర్మన్ జాబేర్, బోధన్ మాజీ అధ్యక్షులు ముషీర్ బాబా, సీనియర్ నాయకులు అబ్దుల్ సమీ, కౌన్సిలర్లు ఖదీర్ ఖాన్, అత్తర్, సమీర్, అల్తాఫ్, అఖిల్, అలిమ్ నాయకులు ఎజాజ్ ఖాన్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 23 :**








అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూర్ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందూర్ జిల్లా కన్వీనర్ దర్శనం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గాంధీజీ, ఇతర నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, ఆచరణలో పెట్టాడన్నారు. బోస్ మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయిందన్నారు.బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. గాంధీ అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడన్నారు. ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పర్చడన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, దుబ్బ జోనల్ ఇంచార్జ్ మహేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ సూర్య , నితీష్ , సాయి చరణ్, రాము , రాహుల్, సాయికుమార్ ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి...






**కబురు న్యూస్,బోధన్ జనవరి 23..**

యూనిట్ ఫర్ చైల్డ్ కమిటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలను అరికట్టాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం నియోజకవర్గంలోని సాలూర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు యూనిట్ ఫర్ చైల్డ్ కమిటీ ప్రతినిధులు పద్మాసింగ్ బాల్య వివాహాలు, బాల కార్మికుల, రైట్ టు ఎడ్యుకేషన్ గురించి వివరించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్పౌజ్ ఉపాధ్యాయులు

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,జనవరి 23 :**






రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో 834 స్పౌజ్ బదిలీలకు భార్య భర్తలను ఒకే దగ్గరికి కలిపినందుకుగాను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో స్పౌజ్ ఉపాధ్యాయులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్పౌజ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ,డిసెంబర్ 2021 లో వెలువడిన 317 జీవో ద్వారా ఉపాధ్యాయ దంపతులను వేరు వేరు జిల్లా కు బదిలీలు చేశారు.అని గత మూడు సంవత్సరాలుగా భార్య ఒక జిల్లాలో,భర్త ఒక జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఎంతో ఆవేదనకు మానసికంగా ఆందోళనకు గురియ్యామని గత ప్రభుత్వంలో అనేక ఆందోళనలు జరిపినప్పటికీ ఆ ప్రభుత్వం ఈ సమస్యను పూర్తిస్థాయిలో.పరిష్కరించలేక పోయింది.కానీ నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి మంత్రుల సబ్ కమిటీని ఏర్పాటు చేసి ఆసబ్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా జీవో నెంబర్ 243 ద్వారా విడిపోయిన భార్య భర్తలు ఒక దగ్గరకు చేర్చి పాఠశాల విద్యాశాఖలో 834 స్పౌజ్ బదిలీలకు గాను నిజామాబాద్ జిల్లాకు 57 మంది ఉపాధ్యాయులు స్పౌజ్ బదిలీలు చేసి భార్యాభర్తలను కలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అదేవిధంగా.వివిధ కారణాలతో మిగిలినటువంటి అప్ గ్రేడేషన్ అయినా భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయులు,మిగిలిన స్కూల్ అసిస్టెంట్లు,ఇంటర్ డిస్ట్రిక్ట్ మరియు సెంట్రల్ స్పౌజ్ లాంటి వారి విషయంలో కూడా మానవతా దృక్పథంతో సానుకూల నిర్ణయం తీసుకొని దయచేసి సాధ్యమైనంత తొందరగా వారిని కూడా బదిలీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పౌజ్ ఫోరం కోకన్వీనర్ సోమయ్యగారి నరేష్, బాలరాజు, రాజు, సుమన్, సుధాకర్ రాజేశ్వరి, సౌజన్య భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపిక్ క్రీడల్లో పతకాలు ధ్యేయంగా ఖేలో ఇండియా క్రీడలు

కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,జనవరి 23 :











కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కేల ఇండియా క్రీడలు ఒలంపిక్ లో మెడల్సే ధ్యేయంగా ప్రవేశపెట్టిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు.ఈ మేరకు గురువారం నగరంలోని ఉమెన్స్ కళాశాల మైదానంలో డాక్టర్ కవిత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అండర్ 15 బాలికల అస్మిత కేలో ఇండియా క్రీడ పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం క్రీడల పట్ల గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రోత్సహిస్తుందన్నారు.తాను సైతం నిజామాబాద్ జిల్లాలో క్రీడలకు తన వంతు సహకారం ఉంటుందన్నారు.ప్రతి ఒక్క క్రీడాకారులు ఇలాంటి క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నిజామాబాద్ నుడా చైర్మన్ కేశవేణు మాట్లాడుతూ,గత ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాలో క్రీడా మైదానాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్సు చేద్దామని అందుకు అనుగుణంగా ప్రస్తుతం ఏర్పడ్డ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. స్వతహాగా ఫుట్బాల్ క్రీడాకారుడు కావడంతో రాష్ట్రంలోనే అన్ని జిల్లాలలో స్టేడియాలను పునరుద్ధరించి క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ క్రీడా వందనాన్ని స్వీకరించారు.అనంతరం జాతీయస్థాయి హాండ్ బాల్ టోర్నమెంట్లో బంగారు పతకం సాధించిన నవ్య భారతి గ్లోబల్ పాఠశాల క్రీడాకారిణి అంజలికి వ్యాయామ ఉపాధ్యాయుడు అజ్మత్,చైర్మన్ సంతోష్ కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాస్కర్ బాల్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఫుట్బాల్ సంఘం కార్యదర్శి పాల్గుణ, జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి బొబ్బిలి నరసయ్య, డాక్టర్ కవిత రెడ్డి, నవ్య భారతి పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్, ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపల్ భారతి, మహేందర్, రాష్ట్ర ఫుట్బాల్ అబ్జర్వర్ గా బ్రిజేష్ కుమార్, జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్ష కార్యదర్శులు ఫారుక్ అలీ, జావిద్, ఫుట్బాల్ కోచ్ నాగరాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## - మలక్ పేట్ ఎంఐఎం ఎమ్మెల్యే హైమద్ అబ్దుల్ బాలాల...

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 23 :






మైనార్టీ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మలక్ పేట్ ఎమ్మెల్యే, నిజామాబాద్ ఎంఐఎం పార్టీ ఇంచార్జీ హైమద్ అబ్దుల్ బాలాల అన్నారు. బిన్ జియాద్ అల్-ముస్లిమీన్ మిలాద్-ఉన్-నబి పౌండేషన్ ద్వారా పేద పిల్లలకు పదో తరగతి అల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేశారు.నగరంలోని బ్లూ డైమండ్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం పార్టీ సీనియర్ నేత,మలక్ పేట్ శాసనసభ్యులు హైమద్ అబ్దుల్ బలాల హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,హైదరాబాద్‌లోని ఉర్దూ మీడియం పిల్లలందరికీ మజ్లిస్-ఎ-యాద్-ఉల్-ముస్లిమీన్ ప్రభుత్వ పాఠశాలలు కూడా అన్ని విధాలుగా సహాయం చేస్తాయన్నారు.ఈ విషయాలన్నింటి ముఖ్య ఉద్దేశ్యం భవిష్యత్తు కోసం కష్టపడిచదవులని అన్నారు.విద్యార్థులందరూ పుస్తకాలను పూర్తిగా అధ్యయనం చేయాలని సూచించారు.ఈ మోడల్ పుస్తకం నుండి కాకుండా ఏ ఒక్క ప్రశ్న కూడా వేరే పుస్తకం నుంచి మీకు రాదన్నారు.మీరు బాగా చదువుకుంటే అన్ని సబ్జెక్టులపై అవగాహన కలుగుతుందన్నారు. మంచి మార్కులతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.మజ్లిస్ మీ పార్టీ,మీ కుటుంబం,పిల్లలు,పెద్దల పట్ల కూడా బాధ్యత ఉందని,ఎల్లప్పుడూ మజ్లిస్‌తో కనెక్ట్ అయి ఉండాలన్నారు.మన కోసం,మైనారిటీల కోసం,భారతదేశంలోని బలహీన వర్గాల కోసం,ముస్లిం యూనిటీ కౌన్సిల్ నుండి మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్-ముస్లిమీన్ అసదుద్దీన్ ఓవైసీ కృషి చేస్తున్నారన్నారు.భవిష్యత్తులో ఓటర్లుగా మారే పిల్లలలో రాజకీయ అవగాహన పెంచడానికి పుస్తకాలు ఉపయోగపడుతాయన్నారు.మన గ్రామాల్లో రాజకీయ అవగాహన కలిగి ఉండటం ముఖ్యమన్నారు. సమావేశం అనంతరం నగరంలోని వీక్లీ మార్కెట్ లో కూరగాయలు విక్రయించడానికి పోలీసులు అనుమతించకపోవడంతో ఎంఐఎం పార్టీ నాయకులు అసదుద్దీన్ ఓవైసీకి విషయం చెప్పగా పోలీసులతో మాట్లాడి తిరిగి వీక్లీ మార్కెట్ లో విక్రయాలు జరిపించడంతో వారు ఎమ్మెల్యే హైమద్ బలాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ ఉద్దీన్,నగర అధ్యక్షులు షకీల్ హైమద్,డిప్యూటీ మేయర్ ఇద్రిష్ ఖాన్,కోఆప్షన్ మెంబర్ షబాష్ అహ్మద్,కార్పొరేటర్లు మునావర్ ఆలీ,రియజ్ అహ్మద్,ముస్తహిసిన్,అబ్దుల్ ఆలీ బాగ్ బాన్,అర్షద్ పాషా,ఆలీం పియా,సోహెల్ చావుష్ తదతరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ కళాశాలను సందర్శించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

## - నాణ్యత ప్రమాణాలను విస్మరిస్తే చర్యలు...

కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 23 :





సాంఘిక సంక్షేమ ఇతర గురుకుల వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు సమకూర్చే భోజనం మెనూ ప్రకారము నాణ్యతను విస్మరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి యోగితారాణ హెచ్చరించారు.నిజామాబాద్ జిల్లా ధర్మారం గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల,పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి యోగితా రాణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాల పాఠశాల ఆవరణలో మొత్తము తిరిగి పరిసరాలను పరిశుభ్రతను పరిశీలించారు.అలాగే విద్యార్థులకు బోధన పద్ధతులు,తీరును సమీక్షించారు.పాఠశాల కళాశాలలో మూత్రశాలల,మరుగుదొడ్ల నిర్వహణ,వసతి గృహం నిర్వహణ,విద్యా బోధన ప్రమాణాల,భోజన మెనూ ప్రకారం నిర్వహణ,రిజిస్టర్ల నిర్వహణ,తరగతుల నిర్వహణ తదితర అంశాల పై పరిశీలన సమీక్ష నిర్వహించారు.తాగునీటి వసతి, ప్రత్యేక తరగతుల నిర్వహణ ఉదయం,రాత్రి వేళలో నిర్వహిస్తున్న విద్య బోధన ప్రత్యేక తరగతుల నిర్వహణ,వ్యాయామం నిర్వహించడం తదితర అదనపు కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు.కళాశాలస్థాయిలో ప్రయోగశాలల నిర్వహణ,సీ.సి. కెమెరాలు పనితీరు ను స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలాపూడి రవికుమార్,పాఠశాల స్థాయి జిల్లా విద్య అధికారి అశోక్, మండల ఎంఈఓ,కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి యోగితా రానా మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్,జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షులు చిన్నయ్య,ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్యలు పేద విద్యార్థులకు అందజేయడం కోసం నోట్ బుక్కులను విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి యోగతరాణకు అందజేశారు.

## కొనసాగుతున్న బడి బయట పిల్లల సర్వే...

కబురు న్యూస్,బోధన్ జనవరి 23..

బోధన్ మండలంలో బడి బయట పిల్లల సర్వే కొనసాగుతుంది.తెలంగాణ సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడి బయటి పిల్లల సర్వే లో బాగంగా గురువారం బోధన్ మండలంలోని అమ్దాపూర్, ఊట్పల్లి, రాజీవ్ నగర్ తండా, గ్రామాలలో కాంప్లెక్స్ సీఆర్పీ శివానంద్ బడి బయట పిల్లల సర్వే నిర్వహించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలు కచ్చితంగా బడిలో ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. తెలంగాణా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు, నాణ్యమైన ఉచిత విద్యతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, అందజేస్తున్నారని తల్లిదండ్రులకు ఆయన సూచించారు.



# బైపాస్ లో రోడ్డు ప్రమాదం

## - లారీ డికోని రైతు దుర్మరణం...

కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 23 :



నిజామాబాద్ నగరంలోని ఆర్సపల్లి వద్ద గల బైపాస్ రోడ్డులో జరిగిన ప్రమాధంలో రైతు దుర్మణం చెందాడు.ఈ సంఘటన గురువారం మద్యహ్నం జరిగింది. ఆర్సపల్లి గ్రామానికి చెందిన తరికంటి యాదయ్య (78) అర్సపల్లి గ్రామ శివారులోని అతని వ్యవసాయ భూమిలో పని ముగించుకుని అతని టీవీఎస్ ఎక్సెల్ బండి పైన ఇంటికి వచ్చే క్రమంలో ఈ ప్రమాధం జరిగింది. అర్సపల్లి రైల్వే గేటు దాటిన తర్వాత ఉన్న మలుపు వద్ద లారీ ఢీకొట్టింది. తరికంటి యాదయ్య తలకు బలమైన గాయమై అక్కడికక్కడే చనిపోయినాడు. అతని భార్య తరికంటి ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆరవ టౌన్ ఎస్ఐ వెంకట్రావు తెలిపారు.

# బడా రాంమందిరం ఆవరణలో అగ్ని ప్రమాదం



## - గడ్డి వాములకు మంటలు అంటుకుని ప్రమాదం...

కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 23 :

నిజామాబాద్ నగరంలోని గాజుల్ పేట్ లో గల బడారాం మఠ్ ( బడా రాంమందిరం) ప్రాంతంలో అగ్ని ప్రమాధం జరిగింది.స్థానికంగా మందిరంను అనుకుని ఉన్న ఆవులకు సంబందించిన మేత కోసం నిల్వ ఉంచిన గడ్డికి మంటలు అంటడంతో ప్రమాధం జరిగింది.ఈ సంధర్భంగా గడ్డి వాములు మంటలకు అహుతి అయ్యాయి.స్థానికంగా 30 నుంచి 40 ఆవుల మేత కోసం ఉంచిన గడ్డికి మంటలు అంటిన సమయంలో పశువులు అక్కడే ఉండటంతో స్థానికులు అప్రమత్తమై వాటిని వదిలేశారు. దానితో ఆవులకు ఎలాంటి ప్రమాధం జరుగలేదు.స్థానికులు వేంటనే ఆగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో పైరింజన్ తో మంటలను ఆర్పివేశారు.

# దొంగతనాల పట్ల వస్త్ర వ్యాపారులు అప్రమత్తంగా ఉండండి

## - నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి...


కబురు న్యూస్,నిజామాబాద్ జనవరి 23 :




వస్త్ర వ్యాపారులు దొంగతనాలు,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఎసిపీ రాజా వెంకట్ రెడ్డి సూచించారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా గురువారం నగరంలోని జవహర్ రోడ్డులోని వస్త్రభవన్ లో వ్యాపారులకు అవగాహన కార్యాక్రమం నిజామాబాద్ వన్ టౌన్ ఎస్ హెచ్ఓ రఘుపతి అధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఎసిపీ రాజా వెంకటర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారులు తమ దందా నిర్వహణ విషయంలో ప్రత్యేకంగా సిసి కెమెరాలను ఎర్పాటు చేసుకోవడంతో పాటు,నగధు,బంగారం లాంటివి సేఫ్ లో మంచి లాకర్ లలో భధ్రపరుచుకోవాలని అన్నారు.బంగారం,నగధు తరలించే వాహనాలకు జిపిఎస్ ఎర్పాటు చేసుకోవాలని అన్నారు.షాపులలో ఆలారం బటన్ అమర్చుకుని వాటిని పోలీస్ స్టేషన్ కు అనుసందానం చేయాలని అన్నారు.చోరిలపై, ఆన్ లైన్, సైబర్ మోసాల పట్ల పని చేసే సిబ్బందికి కుడా అవగాహన కల్పించాలని అన్నారు.

# శ్రీ చక్రేశ్వర శివ మందిరం అలంకరణకు టెండర్లు ఆహ్వానం...

కబురు న్యూస్, బోధన్ జనవరి 23...




బోధన్ పట్టణంలోని ప్రముఖ క్షేత్రం శ్రీ చక్రేశ్వర శివ మందిరం అలంకరణకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రవీందర్ గుప్తా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఆలయ సుందరీకరణ చేపట్టేందుకు ఔత్సాహికులు జనవరి 31లోపు బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఈ సందర్బంగా ఈఓ కోరారు.

కబురు KABURU TELUGU DAILY


# బీసీ సంక్షేమ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్



కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 23

బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో గురువారం బిసి సంక్షేమ నూతన క్యాలెండర్ ను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి నియోజకవర్గ ఇన్చార్జ్ గొంట్యాల బాలకృష్ణ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి.. కౌన్సిలర్ నార్ల నందకిషోర్ గుప్తా




కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 23

పేద బడుగు బలహీన వర్గాలకు అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని కౌన్సిలర్ నందకిషోర్ గుప్తా అన్నారు. గురువారం బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డుసభలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు ఆర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకే వార్డులలో సభలు ఏర్పాటు చేసి ప్రజల సలహాలను సూచనలు అందించేందుకే వార్డు సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల కోసం వార్డు సభలో ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని రేషన్ కార్డులు రాలేవని ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, కాంగ్రెస్ నాయకులు సాహెబ్, దావూద్, అక్బర్ అలీ, ఖాదర్, మున్సిపల్ అధికారి తులా శ్రీనివాస్, కిరణ్, బాలరాజ్, ఆర్పీలు

# గోదామును ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



కబురు న్యూస్ బిచ్కుంద, జనవరి 23



బిచ్కుంద మండలంలోని సీతారాంపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎంటిఏస్ గోదామును గురువారం ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం గోదామును నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి పీయూష్ ని కలిసిన ఎంపీ అర్వింద్

కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 23 :





ఢిల్లీలోని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ని ఆయన కార్యాలయంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి,జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా ఎన్నికైన పల్లె గంగారెడ్డికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.దశాబ్దాల కల సాకారమైందనందున పసుపు రైతుల సంక్షేమానికి తోడ్పడాలని మంత్రి అన్నారు.అంతేగాకుండా పసుపు ఎగుమతులు,మార్కెటింగ్ తదితర అంశాలపై వారు చర్చించారు.బోర్డు విధి విధానాలు,డైరెక్టర్లు,సభ్యుల ఎంపిక తదితర కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మంత్రికి తెలియజేశారు.ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి తనను జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమించడం పట్ల మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.ఈ భేటీలో జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మోరెపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

# హామీలపై సర్కార్ ను ప్రశ్నించండి

## కాంగ్రెస్ అన్యాయాలను నిలదీయండి...

- ప్రభుత్వ వెన్ను పోటు పై ప్రజల తిరుగు బాటు...
- ఆరు గ్యారెంటీలకే గతి లేదు...
- ఇక ఇళ్లు,రేషన్ కార్డులు ఇస్తామంటే నమ్మేదెవరు?...
- గ్రామ సభల్లో ప్రజావ్యతిరేకతే కాంగ్రెస్ పతనానికి నాంది...
- గ్రామసభల టెంట్లు స్థానిక ఎన్నికల స్టంట్లు...
- హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేరు...
- నిజామాబాద్ జిల్లా ప్రజలంతా నిరసన గళమెత్తాలి...
- మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి...





కబురు న్యూస్ఆర్మూర్, జనవరి 23 :

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై సర్కార్ ను ప్రశ్నించండి అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ గ్రామసభల సాక్షిగా కాంగ్రెస్ అన్యాయా లను నిలదీయాల న్నారు. ప్రభుత్వ వెన్ను పోటు పై ప్రజల తిరుగు బాటు జరుగుతోందన్నారు. ఏడాది దాటినా ఆరు గ్యారెంటీలకే గతి లేదు. ఇక ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తామంటే నమ్మేదెవరు? అని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల మంజూరు పేరుతో నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజల తిరుగుబాటు కాంగ్రెస్ ప్రజావ్యతిరేక పాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆరు గ్యారంటీలకే ఉప్పు పాతరేసి కొత్తగా ఈ డ్రామాలేమిటని ప్రజలు నిలదీస్తున్నారన్నారు. ఎక్కడికక్కడ హామీల అమలుపై ఎమ్మెల్యేలను ప్రజలు నిలబెట్టి అడుగుతూ ఒరగబెట్టి కడుగుతున్నారు. ఆర్మూర్ లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై ఇళ్లు ఎప్పుడు కట్టిస్తావని మహిళలు తిరగబడ్డారని, భువనగిరి ఎమ్మెల్యే ను ఉరికిచ్చికొట్టారని ఆయన తెలిపారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు ఇస్తామని నాగర్ కర్నూలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అనడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్నీతికి నిదర్శనమని ఆయన విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల సర్కస్ పీట్లు లోకల్ బాడీ ఓట్ల కోసం కాంగ్రెస్ పడుతున్న పాట్లు అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.ఇది పీపుల్స్ సర్కార్ కాదు, గ్రాఫిక్స్ సర్కార్ అని ఆయన ధ్వజమెత్తారు.అబద్దాలు చెబుతూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడకుండా ప్రజలకు నరకం చూపిస్తున్నారు.అమలుకాని ఆరు గ్యారెంటీలే కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి నాంది. గ్రామసభల టెంట్లు స్థానిక ఎన్నికల స్టంట్లు. ఇందిరమ్మ ఇళ్ళు ఎండమావిలో నీళు. ఉత్తుత్తి రేషన్ కార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎండ్ కార్డ్. స్థానిక సంస్థల ఎన్నికల్లో హీరో కావాలని ఇన్ని మోసాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ జీరో కాకతప్పదు అని ఆయన అన్నారు.గ్రామ సభల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే లేరని, మంత్రులు పత్తా లేకుండా పోయారని, ఎమ్మెల్యేలను గ్రామాలకు రానివ్వడం లేదని ఆయన చెప్పారు.హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేరన్నారు.

నిజామాబాద్ జిల్లా ప్రజలంతా ప్రభుత్వ మోసాలపై నిరసన గళమెత్తాలని జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం






– కౌన్సిలర్ ఎ.సత్యనారాయణ

కబురు న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి:

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని అర్హులైన పేదలకు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అందోలు–జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ ఎ.సత్యనారాయణ (చిట్టిబాబు) అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల అమలు కోసం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు సంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్నాయి. ఒక్కొక్క గ్రామంలో ప్రజల నుంచి వ్యతిరేకత వస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని భరోసామిస్తూ ముందుకు సాగుతున్నారు. గురువారం అందోలు నియోజకవర్గం జోగిపేట పట్టణంలోని 17వ వార్డులో అవార్డు కౌన్సిలర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు ప్రజలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్ల దరఖాస్తుల కోసం క్యూ కట్టారు. కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తాను కృషి చేస్తానని భరోసానిచ్చారు. వార్డు ప్రజలంతా నాకు సహకరించాలని కోరారు. అందోల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు మంత్రి దామోదర రాజనర్సింహ కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. పగడ్బందీగా విధులు నిర్వహిస్తూ ప్రజల నుంచి వివరాలు సేకరించడానికి కృషి చేసిన మున్సిపల్ అధికారి ప్రసాద్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ప్రత్యేక అధికారి వసంత కుమారి, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, చైర్మన్ మల్లయ్య తోపాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులను గుర్తించేందుకే గ్రామ సభలు

- పదేళ్ల లో లేని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపిస్తాం
- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు .



కబురు న్యూస్ ప్రతినిధి,మెట్ పల్లి, జనవరి 23.

ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని గురువారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. మెట్ పల్లి మండలం లో వెల్లుల గ్రామం లో నిర్వహించిన గ్రామ సభ లో పాల్గొన్నారు.రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకంగా నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం ప్రతి ఒక్కరికి అర్హులకు లబ్ధి చెందాలని ఉద్దేశంతో ప్రజల వద్ద సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకోనుటకు అవకాశం ఉందన్నారు. పదేళ్ల లో బి ఆర్ ఎస్ అమలు చేయని సంక్షేమ పథకాలను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,కాంగ్రెస్ నాయకులు ఆకుల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు రాజారెడ్డి, సురేష్, సంతోష్ రెడ్డి ఎక్స్ ఎంపీపీ తోగిటి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు

## పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకునేలా ప్రజలందరికి అవగాహన కల్పించాలి..

కబురు న్యూస్ రామగుండం జనవరి, 23:

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 4 పథకాల రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నేడు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్ పరిధిలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ముస్తఫా, గడ్డం శ్రీనివాస్, గట్ల రమేష్ ,ఇండ్ల ఓదెలు,కాంపెల్లి సతీష్,కుడిదల శివ,మిడిదొడ్డి ప్రవీణ్,కరెంగుల సురేష్,దిగంబర్ సింగ్,బండారి సతీష్,గై రమేష్,అధ్యక్షుడు శనిగరపు హరీష్,చిట్యాల వెంకటేష్,చొప్పదండి ప్రసాద్,కరుణ తో పాటు 29 డివిజన్ కు సంబంధించి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు..ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోస రైతు భరోస నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు.దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదలకు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.

కబురు
KABURU TELUGU DAILY
శుక్రవారం జనవరి 24 2025



# రేపటి తరాలకి తెలియాలనే... రజాకార్

**కబురు సినిమా జనవరి 23:**
"నిజాం పాలనలో రజాకార్ల ఆకృత్యాల్ని కళ్లకు కట్టినట్టు చూపించే ప్రయత్నం చేశాం. రేపటి తరాలు రజాకార్ల ఆకృత్యాల్ని తెలుసుకుని... అలాంటివాళ్లు రాకుండా జాగ్రత్త పడాలన్నదే ఈ సినిమా వెనక ఉద్దేశం" అన్నారు గూడూరు నారాయణరెడ్డి. ఆయన నిర్మాతగా... యాటా సత్యనారాయణ దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రలు పోషించారు. గతేడాది ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ఈ నెల 24 నుంచి ఓటీటీ వేదిక ఆహాలో ప్రదర్శితం కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం బుధవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ "తెలుగుతోపాటు... హిందీ, మరాఠీ భాషల్లో మంచి ఆదరణని సొంతం చేసుకుంది 'రజాకార్'. చాలా పురస్కారాల్ని సొంతం చేసకుంది. గోవా చిత్రోత్సవాల్లో 75 దేశాల ప్రతినిధులు, జైపూర్ చిత్రోత్సవాల్లో 72 దేశాల ప్రతినిధులు మా సినిమాని చూశారు. ఇంత గొప్ప స్వాతంత్ర్య పోరాటం జరిగిందా అని ఆశ్చర్యపోయార"న్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ "పదేళ్లు ఈ సినిమా కోసం కష్టపడి తెరకెక్కించారు దర్శకుడు. రజాకార్ల ఆకృత్యాలకి ఈ సినిమా ఓ గొప్ప డాక్యుమెంటరీ. ఇందులో నేను చాకలి ఐలమ్మ పాత్రలో నటించా" అన్నారు. ఈ కార్యక్రమంలో నాగమహేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ గురించి మాట్లాడిన రష్మిక..

# ఆ హీరో దేవుడిలా కనిపించాడన్న నటి



**కబురు సినిమా జనవరి 23:**
బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్, స్టార్ హీరోయిన్ రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఛావా'. పీరియాడిక్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ముంబయిలో దీని ట్రైలర్ రిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. అందులో రష్మిక రిటైర్మెంట్ గురించి సరదాగా మాట్లాడారు. ప్రస్తుతం ఆ కామెంట్స్ వైరల్‌గా మారాయి. "ఈ సినిమాలో శంభాజీ భార్య ఏసుబాయిగా నటించే అవకాశం రావడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. ఒక నటిగా నాకు ఇంతకు మించి ఏం కావాలి. ఈ సినిమా తర్వాత నేను సంతోషంగా రిటైర్ అవ్వగలను అని దర్శకుడితో ఒక సందర్భంలో చెప్పాను. అంత గొప్ప పాత్ర ఇది. దీని షూటింగ్ సమయంలో ఎన్నో సార్లు భావోద్వేగానికి గురయ్యా. ట్రైలర్ చూశాక కూడా ఎమోషనల్ అయ్యా. విక్కీ కౌశల్ ఇందులో నాకు దేవుడిలా కనిపిస్తున్నాడు. ఈ సినిమా కోసం డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ నన్ను సంప్రదించినప్పుడు ఆశ్చర్యపోయా. ఏమీ ఆలోచించకుండా వెంటనే అంగీకరించా. ఈ పాత్ర కోసం ఎన్నో రిహార్సల్స్ చేశా. టీమ్ అంతా ఎంతో సహకరించింది. ఇందులోని పాత్రలు అందరినీ ప్రభావితం చేస్తాయి" అని రష్మిక చెప్పారు.ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితం ఆధారంగా లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన చిత్రమే 'ఛావా'. ఇందులో శంభాజీ భార్య ఏసుబాయిగా రష్మిక కనిపించనున్నారు. తాజాగా విడుదల చేసిన దీని ట్రైలర్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. "సింహం లేకుండా ఉండొచ్చు కానీ.. ఆ సింహానికి పుట్టిన ఛావా ఇంకా బతికే ఉంది.. మరాఠాలను సవాలు చేయడానికి ధైర్యం చేస్తే మొఘల్ సామ్రాజ్యాన్నే లేకుండా చేస్తాం.." అంటూ సాగే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి.రష్మిక ఇటీవల గాయపడిన విషయం తెలిసిందే. జిమ్‌లో వర్కౌట్లు చేస్తుండగా ఆమె కాలికి గాయమైంది. ముంబయిలో జరిగిన ఛావా ట్రైలర్ రిలీజ్‌కు ఆమె గాయంతోనే వెళ్లారు. వేదికపై రష్మిక నడవడానికి విక్కీ సాయం చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.




# పాత్రికేయురాలిగా పూజ!

**కబురు సినిమా జనవరి 23:**
పాత్రల ఎంపికలో ప్రత్యేకతను చూపిస్తూ.. హిందీ, తమిళ చిత్రాల్లో జోరు ప్రదర్శిస్తున్న కథానాయిక పూజా హెగ్డే . ప్రస్తుతం ఆమె, బాలీవుడ్ కథానాయకుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'దేవా'. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్నారు. విడుదల సమయం దగ్గర పడుతున్న వేళ ప్రచార పర్వాన్ని వేగవంతం చేస్తోంది చిత్రబృందం. తాజాగా ఈ సినిమాలోని మోషన్ పోస్టర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. ఇందులో రౌడీ పోలీసు అధికారిగా సినీ ప్రియులను ఆకట్టుకుంటున్నారు షాహిద్. ఈ సినిమాలో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్‌గా పూజ కనిపించనున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు ప్రేక్షకుల అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. రాయ్ కపూర్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది.

# ఈ ఏడాదిలోనే సెట్స్‌పైకి హేరాఫేరీ 3

**కబురు సినిమా జనవరి 23:**



బాలీవుడ్ కథానాయకుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన కామెడీ డ్రామా చిత్రం 'హేరాఫేరీ'. 2000 సంవత్సరంలో విడుదలై బాక్సాఫీసు వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుందీ చిత్రం. ఇప్పటికే ఫ్రాంచైజీలుగా విడుదలై సినీ ప్రియుల్లో నవ్వులు పూయించిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా మూడో భాగాన్ని తెరకెక్కించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'హేరాఫేరీ 2' కొనసాగింపు కథతో దీనిని ఫర్హాద్ సామ్‌జీ తెరకెక్కించనున్నారు. ఫిరోజ్ నడియాడ్ వాలా నిర్మించనున్నారు. అన్ని అనుకున్నట్లుగా జరిగితే 'హేరాఫేరీ 3' చిత్రీకరణను ఈ ఏడాదిలోనే ప్రారంభించనున్నట్లు అక్షయ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. "బాక్సాఫీసు వద్ద సినిమాలు ఫ్లాప్ అవ్వడానికి ఓటీటీ వేదికలే కారణం.." అంటున్నారు బాలీవుడ్ కథానాయకుడు అక్షయ్ కుమార్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అక్షయ్‌కు 'భారతీయ చిత్ర పరిశ్రమ ఇప్పుడెందుకు కష్టకాలాన్ని ఎదుర్కొంటోంది' అనే ప్రశ్న ఎదురైంది. "మన దేశంలో సినిమాల విజయాల శాతం తగ్గిపోతోంది.. ఎందుకంటే బాక్సాఫీసు వద్ద సినిమాలు ఫ్లాప్ అవ్వడానికి ఓటీటీ వేదికలే ముఖ్య కారణం. ఈ మధ్య నేను చాలా మందితో మాట్లాడాను. వాళ్లు నాతో చెప్పిన విషయమేంటంటే... "మేము ఎక్కువగా థియేటర్లకు వెళ్లం సినిమాలన్నీ ఓటీటీల్లోనే చూస్తాం" అన్నారు. కరోనా సమయంలో ప్రజలందరూ ఇంట్లోనే ఉంటూ సినిమాలు చూసిన సంగతి తెలిసిందే. కానీ.. ఇప్పుడు అదే అలవాటుగా మారిపోయింది. వాళ్ల సౌలభ్యం కోసమే ఆలోచిస్తున్నారు" అని అన్నారు.

# బ్యాడ్ బాయ్.. నాగశౌర్య



**కబురు సినిమా జనవరి 23:**
కొంచెం విరామం తర్వాత మళ్లీ రంగంలోకి దిగారు నాగశౌర్య. ఆయన కథానాయకుడిగా శ్రీ వైష్ణవి ఫిలింస్ పతాకంపై ఓ చిత్రం తెరకెక్కుతోంది. విధి కథానాయిక. రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీనివాసరావు చింతలపూడి నిర్మాత. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమాకి 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే పేరుని ఖరారు చేశారు. బుధవారం నాగశౌర్య పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈ సినిమా పేరుని ప్రకటిస్తూ, ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. గాఢతతో కూడిన పాత్రలో నాగశౌర్య నటిస్తున్నట్టు లుక్‌లో ఆయన అవతారం స్పష్టం చేస్తోంది. "ఆసక్తికరమైన కథతో... యాక్షన్ ప్రధానంగా రూపొందుతున్న చిత్రమిది. నాగశౌర్య పాత్ర, ఆయన నటన కొత్తగా ఉంటుంద"ని సినీ వర్గాలు తెలిపాయి.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com